విశాలాంధ్ర

ప్రకాశం బాపట్ల

శనివారం 07 డిసెంబర్ 2024   8 పేజీలు

అంబేద్కర్ జీవితమే ఆదర్శం : కలెక్టర్

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశం కోసం చేసిన త్యాగాలను స్మరించుకుంటూ వారి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. శుక్రవారం అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

2లో

20న సీపీఐ శతవసంతోత్సవం

పార్టీ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పిలుపు

విశాలాంధ్ర-మార్కాపురం : దేశ స్వాతంత్ర్య పోరాటంలోను అనంతరం కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం గత శతాబ్దకాలంగా రాజీలేని పోరాటాలను కొనసాగిస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఈ నెల 20వ తేదీ జరుగు శతవసంతోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం స్థానిక పూల సుబ్బయ్య శాంతి భవనంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ గత 77 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశంలో కొద్ది కాలం మినహా పెట్టుబడిదారి వర్గం పరిపాలన చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మోడి ప్రభుత్వ హయాంలో జాతి సంపదలుగా ఉన్న మిగతా 2లో ...

వరాలు జల్లు కురిసేనా..

- నేడు బాపట్లకు సీఎం చంద్రబాబు
- ఎన్నికల ప్రచారంలో జిల్లా ప్రజలకు దండిగా హామీలు
- జిల్లాను టూరిస్ట్ హబ్‌గా మారుస్తానన్న చంద్రబాబు
- చీరాలలో టెక్స్‌టైల్ హబ్‌కు హామీ
- ఆక్వా హార్టికల్చర్ రంగాల ప్రోత్సాహకాలు
- యువతకు ఉద్యోగం ఉపాధి కల్పిస్తానని బాపట్లలో బాబు వాగ్దానం



విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత తొలిసారి బాపట్ల రానున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాపట్ల జిల్లాకు వరాల జల్లు కురిసేనా అని జిల్లా ప్రజలు వేచి చూస్తున్నారు. చంద్రబాబు నాయకత్వంలో మేలు జరుగుతుందని ఆశించిన జిల్లా ప్రజలకు జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో టీడీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించారు. దీంతో ఎన్నికల ప్రచారంలో జిల్లాలో పర్యటించిన చంద్రబాబు ప్రజలకు దండిగా హామీల ప్రకటనలు చేశారు.

– జిల్లాలో ప్రధానంగా 76 కిలో మీటర్ల మేర సముద్ర తీరం ఉంది. ఆంధ్రా గోవాగా ప్రాచుర్యం చెందిన బాపట్ల సూర్యలంక తీరం ఉంది. వీటితో పాటు చీరాల రామాపురం ఓడరేవు పలు బీచ్‌లకు ప్రజలు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వస్తుంటారు. ఈ నేపథ్యంలో జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తానని చంద్రబాబు ఇచ్చిన హామీని అమలు చేస్తారని ప్రజలు ఆశిస్తున్నారు.

– చీరాలలో టెక్స్‌టైల్ హబ్ ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీ అమలు కోసం చేనేతలు ఎదురుచూస్తున్నారు. జిల్లాలో చీరాల రేపల్లె నియోజకవర్గాల్లో చేనేతలు అధికంగా ఉన్నారు. వస్త్ర తయారీ రంగాన్ని చంద్రబాబు ప్రోత్సహిస్తారని నేతన్నలు ఎదురుచూస్తున్నారు.

– ఆక్వా హార్టికల్చర్ రంగాలపై చంద్రబాబు ఏ ప్రకటన చేయనున్నారని వేచి ఉన్నారు. జిల్లా సముద్రతీరం ఎక్కువగా ఉండటంతో రొయ్యల సాగు అధికంగా చేపడుతుంటారు. ప్రధానంగా రేపల్లె, బాపట్ల, చీరాలలో అధికశాతం ఆక్వా రంగాలపై ఆధారపడి జీవనం సాగిస్తుంటారు.

– జిల్లాలో తీర ప్రాంతం ప్రగతిలో కీలకమైన నిజాంపట్నం హార్బర్ విస్తరణ మిగతా 2లో ...

సీఎం పర్యటనలో అప్రమత్తంగా ఉండాలి

- 550 మంది పోలీసులతో బందోబస్తు
- నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించం
- ఎస్పీ తుషార్‌డూడి

విశాలాంధ్ర - బాపట్ల : ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలకు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌కు రానున్న నేపథ్యంలో సుమారు 550 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. శుక్రవారం బాపట్ల పట్టణంలోని సూర్యకాళి ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఎస్పీ సిబ్బందికి బ్రీఫింగ్ నిర్వహించి బందోబస్తు విధులపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ మిగతా 2లో ...

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

కలెక్టర్ వెంకట మురళి

విశాలాంధ్ర - చీరాల : భూ సమస్యలన్నీ పరిష్కరించడానికే ప్రభుత్వం ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా చేపట్టిన మీ భూమి-మీ హక్కు రెవెన్యూ సదస్సులను చీరాల మండలం గవినివారిపాలెంలో కలెక్టర్ శుక్రవారం ప్రారంభించారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్ చిత్ర చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. రెవెన్యూ సదస్సులపై ప్రజల కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పంపిన సందేశాన్ని మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ చదివి వినిపించారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. శతాబ్దం నాటి రెవెన్యూ రికార్డులను ఆయన పరిశీలించారు. రెవెన్యూ రికార్డులు కొన్ని పాతగిల్లడంతో జీతం తీసుకుంటున్నందుకైనా బాధ్యతతో పనిచేయండి అంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గవినివారిపాలెంలోని 25 వేల ఎకరాలకు సంబంధించిన రికార్డులు స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో భద్రంగా ఉంచాలన్నారు. వెలకట్టలేని దస్త్రాలకు భద్రత ఉండాలని చెప్పారు. అనంతరం గ్రామంలో పర్యటించి పారిశుద్ధ్య కార్యక్రమాలు సరిగా లేకపోవడంతో సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వీఆర్వోలు బాధ్యత లేకుండా పనిచేయడంతోనే భూ సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు. వీఆర్వోలు సక్రమంగా, క్రమశిక్షణతో పని చేస్తే ఎవరికి సమస్యలు ఉండవన్నారు. వీఆర్వోలు నిక్కచ్చిగా పనిచేస్తే భూముల వివరాలు ఎప్పటికప్పుడు రెవెన్యూ రికార్డులలో నమోదవుతా యన్నారు. మా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం జవాబు దారీతనంతో పనిచేస్తుందన్నారు. భూ సమస్యలతో ప్రజలు బాధపడుతున్నట్లు గుర్తించిన ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందన్నారు. సదస్సులో ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామన్నారు. సమస్యల పరిష్కారం కొరకు కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరిగే పనికి రాష్ట్ర ప్రభుత్వం స్వస్తి పలికిందన్నారు. సాగునీరు అందకపోయినా, భూ ఆక్రమణలు జరుగుతున్న వాటిని పరిష్కరించడానికి రెవెన్యూ యంత్రాంగం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల మండలం తహసీల్దార్ గోపికృష్ణ, రెవిన్యూ అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

జీఎంఆర్ హైస్కూల్‌కు స్కూల్ ఎక్సలెన్స్ అవార్డు

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : బ్రెయిన్ ఫీడ్ అనే సంస్థ వారు దేశవ్యాప్తంగా ఉన్న స్కూల్లో అత్యుత్తమ విద్యనందిస్తూ విద్యార్థుల సమగ్ర ప్రగతికి కృషిచేస్తున్న అత్యుత్తమ స్కూల్స్ కు అందించే ప్రతిష్టాత్మక స్కూల్ ఎక్సలెన్స్ అవార్డును ఈ సంవత్సరం కూడా జీఎంఆర్ హైస్కూల్‌ను వరించింది. ఈ అవార్డును హైదరాబాద్ హైటెక్ సిటీ నందు జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జి.యం.ఆర్. హై స్కూల్ కరస్పాండెంట్ జి. మల్లికార్జున రెడ్డి అందుకున్నారు. అవార్డు తీసుకున్న అనంతరం పాఠశాల కరస్పాండెంట్ జి. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ జి.యం.ఆర్. హై స్కూల్ కు బెస్ట్ స్కూల్ అవార్డ్ రావడం గర్వకారణం అని, అలాగే ఈ అవార్డ్ సాధించుటకు నిరంతరం కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కొనియాడారు.

ఎర్రచందనం దుంగలు పట్టివేత

ఇద్దరు అరెస్ట్

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం చింతలపల్లి గ్రామ సమీపంలోని అడవిలో అక్రమంగా నిల్వ ఉంచిన 18 ఎర్రచందనం దుంగలను తిరుపతి టాస్క్‌ఫోర్స్ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. ఇద్దరిని అరెస్ట్ చేశారు. చింతలపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి మరో వ్యక్తి బేస్తవారిపేట మండలం కోనపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. గిద్దలూరు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ అధికారులకు ఫోన్ చేసినా స్పందించలేదని తిరుపతి టాస్క్‌ఫోర్స్ అధికారులు తెలిపారు. ఎర్రచందనం స్మగ్లింగ్ గిద్దలూరు అటవీశాఖ సిబ్బందికి తెలియకుండా తిరుపతి టాస్క్ ఫోర్స్ అధికారులు అందిన సమాచారంతో పట్టుకున్నారు. ఇన్ని కిలోమీటర్ల దూరంలో ఉన్న టాస్క్‌ఫోర్స్ అధికారులు విషయం తెలుసుకొని గిద్దలూరు ఫారెస్ట్ అధికారులకు, చింతలపల్లి బీట్ ఆఫీసర్‌లకు తెలిచేసినా పట్టించుకోలేదని వారు తెలిపారు.

20న సీపీఐ శతవసంతోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

లక్షల కోట్ల రూపాయల విలువ చేసే వివిధ ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా బహుళజాతి సంస్థలకు విక్రయిస్తుందని, ఎన్డీఏ ప్రభుత్వ విధానాలను తీవ్రంగా విమర్శించారు. రోజు రోజుకు నిత్యవసర వస్తువుల ధరలు ఒకవైపు పెరిగి పోతుండగా మరోవైపు నిరుద్యోగ సమస్య విళయ తాండవం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలనిఇ జిల్లా సీపీఐ కార్యదర్శి ఎంఎల్ నారాయణ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మునిసిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు హరిబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి అందె నాసరయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె కాశింలతో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వందేళ్ల చరిత్ర సీపీఐ సొంతం

సీపీఐ కొండేపి నియోజకవర్గ కార్యదర్శి కె.వీరారెడ్డి పిలుపు

విశాలాంధ్ర-టంగుటూరు: కొండపి నియోజకవర్గం సిపిఐ పార్టీ విస్తృతస్థాయి సమావేశం శుక్రవారం టంగుటూరులో డి.బాలాజీ రెడ్డి సిపిఐ సింగరాయ కొండ మండల కార్యదర్శి అధ్యక్షతన నిర్వహించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొండేపి నియోజకవర్గ సిపిఐ పార్టీ సెక్రటరీ కె వీరారెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ సిపిఐ పార్టీ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. భారత దేశంలో 100 సంవత్సరాల చరిత్ర కలిగిన రాజకీయ పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని గుర్తు చేశారు. నియోజకవర్గ పరిధిలో ప్రతి గ్రామంలో శతజయంతి ఉత్సవాల సందర్భంగా సిపిఐ జెండాను ఎగరవేయాలని కార్యకర్తలకు సూచించారు. నేడు భారతదేశంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి మోదీ ప్రభుత్వం విరుద్ధంగా వ్యవహరిస్తుందని మండి పడ్డారు. బిజెపి పాలనలో దళితులు మైనారిటీల మీద దాడులు ఎక్కువయ్యాయని మతం పేరుతో కులం పేరుతో ప్రాంతాల పేరుతో దేశంలో అశాంతిని నెలకొల్పు తున్నారన్నారు. ప్రపంచ దేశాలు అభివృద్ధిలో దూసుకు వెళుతూ ఉంటే భారతదేశంలో మాత్రం సనాతన ధర్మం పేరిట తిరోగమనంలోకి దేశాన్ని నడిపిస్తున్నారని అన్నారు.

రాష్ట్రంలో గత వైసిపి అవలంబించిన విధానాలని నేడు కూటమి ప్రభుత్వం అవలంబిస్తుం దని పార్టీ ఏదైనా బిజెపి నిర్ణయాలను అమలు చేస్తున్నారన్నారు. కొండపి నియోజకవర్గం అకాల వర్షానికి పంటలు దెబ్బతిన్నాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే బీమాను చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండేపి నియోజకవర్గ సహాయ కార్యదర్శి గద్దల బాల కోటయ్య, టంగుటూరు కొండేపి మండలాల కార్యదర్శులు ప్రభాకర్, లక్ష్మి, బలరాం, మాలకొండయ్య, యలమంద, రమణయ్య, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

వరాలు జల్లు కురిసేనా..

(మొదటిపేజీ తరువాయి)

పనులు అర్థాంతరంగా నిలిచిపోయాయి. సాగరమాల ప్రాజెక్టు కింద హార్బర్ విస్తరణ నిర్మాణ పనులకు కేంద్రం రూ.451 కోట్లు కేటాయించింది. 61 శాతం పనులు మాత్రమే జరిగాయి. సీఎం హార్బర్ పనులు పూర్తిచేసేలా ప్రకటన చేస్తారని ఆశిస్తున్నారు.

- బాపట్లలో జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాల పనులు అర్థాంతరంగా నిలిచిపోయాయి. రోగమేదైనా గుంటూరుకు వెళ్లాల్సి వస్తుంది. నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలను సీఎం పూర్తి చేసి తీర ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తెస్తారని ప్రజలు ఆశిస్తున్నారు.

- జిల్లాలో విభజనలో నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో సమీకృత కలెక్టరేట్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. అదేవిధంగా జిల్లాలో మౌలిక వసతుల కల్పనపై సీఎం ప్రకటన చేస్తారని ప్రజలు ఆశిస్తున్నారు.

- జిల్లాలో మురుగునీటి కాలువలు పుడకీతతలు లేక ఆధునీకరించకగా ప్రతి ఏడు వర్షాలకు కాలువల్లో పారుదల లేక పంటలు మునిగి అన్నదాతలు కన్నీరు పెడుతున్నారు. ప్రధానంగా నల్లమడ డ్రైన్ వరదలకు పొంగి పంటలను నీటిపాలు చేస్తుంది. పలుమార్లు చంద్రబాబు దృష్టికి రైతులు సమస్యను తీసుకుని వెళ్లారు. చంద్రబాబు స్వయంగా డ్రైన్‌ను పరిశీలించి రైతులకు హామీ ఇచ్చారు. డ్రైన్‌ల ఆధునీకరణపై సీఎం తప్పక ప్రకటన చేస్తారని రైతులు ఆశిస్తున్నారు.

- బాపట్ల నియోజకవర్గ ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని తాగునీటి సమస్య లేకుండా వాటర్ రిజర్వాయర్ నిర్మాణం చేస్తానని బాపట్లలో జరిగిన ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. చెరువుల్లో నీరు ఇంకిపోకుండా పట్టాలు ఏర్పాటు చేసి చుట్టూ ఫెన్సింగ్ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీపై చంద్రబాబు ప్రకటన చేయాలని ప్రజలు కోరుతున్నారు.

- జిల్లాలో ఓరుగంటి రెడ్లు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని అధికారంలోకి వచ్చిన వెంటనే ఓరుగంటి రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్థికంగా చేయతనిస్తానని బాపట్ల ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ హామీపై చంద్రబాబు ప్రకటన చేస్తారని రెడ్డి సామాజిక వర్గం ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తుంది.

- తొలిసారిగా బాపట్ల రానున్న సీఎం చంద్రబాబు తాను ఎన్నికల సమయంలో జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసి జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

అంబేద్కర్ జీవితమే ఆదర్శం

విశాలాంధ్ర-ఒంగోలు : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశం కోసం చేసిన సేవలను, త్యాగాలను స్మరించుకుంటూ వారి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం ఒంగోలులోని హెచ్.సి. ఎం.కళాశాల సెంటర్, కలెక్టర్ కార్యాలయం కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా, రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, సంతనూతలపాడు శాసన సభ్యులు బి.ఎన్.విజయకుమార్, ఒంగోలు మేయర్ శ్రీమతి గంగాడ సుజాత, పలు సంఘాల నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని వారు దేశం కోసం చేసిన సేవలను, త్యాగాలను మనం దరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని అభివృద్ధికి కృషిచేయాలన్నారు. రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ, ఈ రోజు భారతదేశం అభివృద్ధి పథంలో ఉందంటే మహనీయులు అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం వల్లనే నని అన్నారు. వారి కృషి వల్లనే నేడు నన్నీ వర్గాల ప్రజలకు సముచిత న్యాయం కలుగుతూ పేద బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు వచ్చా యన్నారు. వారు అందించిన అభివృద్ధి,సంక్షేమ స్ఫూర్తిని కొనసాగిద్దామన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమార్ మాట్లాడుతూ, ఈ రాజ్యాంగ రచనతో పాటు రిజర్వేషన్ సౌకర్యం కల్పించిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు రిజర్వేషన్ ఫలాలు అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అన్నారు. ఒంగోలు మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ అంబేద్కర్ మహిళల హక్కుల కోసం ఎంతో కృషి చేశారన్నారు. అంబేద్కర్ ఏ ఒక్కరికో చెందిన వ్యక్తి కాదని, ప్రపంచ మేధావి అయిన అంబేద్కర్ కు ప్రపంచ దేశాల్లో కూడా ఘనంగా గౌరవం దక్కుతోందన్నారు. ఎస్సి కార్పొరేషన్ ఈడి అర్జున్ నాయక్, డిడి సోషల్ వెల్ఫేర్ లక్ష్మా నాయక్, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి అంజల, వివిధ దళిత సంఘాల నాయకులు, ప్రతినిధులు నీలం నాగేంద్ర, దాసరి శివాజీ, చప్పిడి వెంగళరావు, సుజాన్ మాదిగ, గంటా సుబ్బారావు పాల్గొన్నారు.

సీఎం పర్యటనలో అప్రమత్తంగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

బందోబస్తు విధులలో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన ప్రదేశాలలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ సంయ మనం పాటిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలన్నారు. హెలిప్యాడ్ నుండి సభా వేదిక ప్రాంతం వరకు ఉన్న పాయింట్లో విధులు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బంది కాన్వాయ్ వచ్చే సమయంలో ఎంతో అప్రమత్తంగా వ్యవహరించాల న్నారు. హెలిప్యాడ్, సభా వేదిక వద్ద, పాఠశాల తరగతి గదులు, విద్యార్థుల తల్లులకు రంగవల్లులు, తండ్రులకు టగ్గాఫ్ వార్ పోటీలు నిర్వహించే ప్రదేశాలలో, పార్కింగ్ ప్రదేశాలలో భద్రతాపరమైన అంశాలపై పలు సూచనలు చేశారు. రోప్ పార్టీ, రూఫ్ టాప్, ట్రాఫిక్ విధులు చాల కీలకమని ప్రతి క్షణం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలోకి వచ్చే వారిని ప్రవేశ మార్గాలలో క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రభుత్వం నుండి అనుమతి పొందిన పాస్‌లు, ఆహ్వాన పత్రాలు వున్నవారిని మాత్రమే లోనికి అనుమతించాలని సూచించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చెయ్యాలని సూచించారు. విధులలో అలసత్వం వహిస్తే ఉపేక్షించబోమని శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వీరిలో 7 గురు డిఎస్పీలు, 13 మంది సిఐ,ఆర్.ఐ లు, 46 మంది ఎస్.ఐ,ఆర్.ఎస్.ఐలు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, బాపట్ల, చీరాల, సీసీఎస్ డిఎస్పీలు రామాంజనేయులు, మొయిన్, జగదీష్ నాయక్ లు, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అసంబద్ధ నిర్ణయాలు వద్దు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ప్రభుత్వ పాఠశాలల పట్ల విద్యాశాఖ అధికారులు అనుసరిస్తున్న అసంబద్ధ నిర్ణయాలు తగదని సి.యస్. పురం మండల యూటీఎఫ్ శాఖ అధ్యక్ష ప్రధానకార్య దర్శులు నారిశెట్టి వెంకటరామయ్య, షేక్ పాదుషా జిల్లా కార్యదర్శి అరియారం సురేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులకు 10 శాతం కంటే మించి సెలవులు మంజూరు చేయకూడదని, అపార్ ఐడి త్వరగా పూర్తిచేయాలని, పదవ తరగతి విద్యార్థులకు సంసిద్ధత కార్యక్రమం పేరిట 100 రోజులు యాక్షన్ ప్లాన్ లో సంక్రాంతి సెలవుల్లో కేవలం మూడు రోజులు మాత్రమే సెలవులు ఇవ్వడం, మెగా పేరెంట్స్ మీటింగ్ పేరిట రకరకాల యాప్‌ల ద్వారా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మీద తీవ్ర మానసిక ఒత్తిడి తెస్తుందని దీన్ని యుటిఎఫ్ సి.యస్.పురం మండల శాఖ తీవ్రంగా ఖండిస్తుందని వారు అన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు యస్ అజాజ్ అహ్మద్ విద్యార్థుల దాడిలో మరణించడం చాలా అమానుషమని దీన్ని యుటిఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఉపాధ్యాయులకు రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.

సీసీ రోడ్డు ప్రారంభం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండల కేంద్రమైన పెద్ద దోర్నాల్లోని స్థానిక ఇందిరా నగర్‌లో 10 లక్షల రూపాయల నిధులతో సిమెంట్ రోడ్డు పనులకు గురువారం తెలుగుదేశం పార్టీమైనారిటీ నాయకుడు షేక్ మంజూర్ భూమి పూజ నిర్వహించారు. కొబ్బరికాయ కొట్టి సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభించారు. ఇందిరానగర్‌లోని నాలుగు రోడ్ల కూడలితో కలుపుతూ 10 లక్షల వ్యయంతో సిమెంటు రోడ్ల నిర్మాణానికి నేడు ప్రారంభోత్సవం చేసి పనులు చేపట్టినట్లు తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులుషేక్ మంజూరు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ మంజూర్, జిలాని, పూల బాబు, మక్బుల్, ,ఖాదర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

‘వెలిగొండ’ ప్రాజెక్టుతోనే పశ్చిమ ప్రాంతం అభివృద్ధి

- ప్రాజెక్టుకు 2వేల కోట్లు కేటాయిస్తేనే మొదటి దశ పూర్తి
- పాత బకాయిలకే రూ.394 కోట్లు
- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం యర్రగొండపాలెంలోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం జరిగింది. సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జి.గురునాథం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ అక్టోబర్ 8వ తేదీన సీపీఐ ఆధ్వర్యంలో మార్కాపురంలో వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయడానికి నిధులు కేటాయించాలని, వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితుల సమస్య పరిష్కరించాలని కోరుతూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించామన్నారు. బడ్జెట్లో 2000 కోట్లు కేటాయించాలని జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించామని తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు ఇస్తారని ఆశతో ఉన్న సందర్భంలో నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ చాలా నిరాశకు గురి చేసిందన్నారు. జిల్లాలోని ప్రాజెక్టులన్నింటికీ 414 కోట్లు కేటాయించారు. అందులో వెలిగొండ ప్రాజెక్టుకు 394 కోట్లు కేటాయించారు. వెలిగొండ ప్రాజెక్టుకు 394 కోట్లతో ప్రాజెక్టు పూర్తవు తుందా, ప్రారంభమవుతుందా, ఎందుకు కేటాయించారు. అంటే కాంట్రాక్టర్లకు ఉన్న బకాయిలకు కూడా సరిపోని అన్నారు. మంత్రి వెలిగొండ ప్రాజెక్టును నవంబర్ లోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. కానీ ప్రాజెక్టు పనులు ప్రారంభమవుతయా, కావా అని చాలా ప్రశ్నార్థకంగా మారిందన్నారు. రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టులలో వెలుగొండ ప్రాజెక్టు ప్రధానంగా ఉందన్నారు. ప్రజల ఆశలను అడియాశలు చేయకుండా వెలుగొండ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయడానికి కావలసిన నిధులను కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ టీ5 కాలువను పుల్లలచెరువు వరకు పొడిగించాలని అన్నారు. సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, రైతు సంఘం నియోజకవర్గ నాయకులు మన్నే సాంబశివరావు, యర్రగొండపాలెం మండల కార్యదర్శి సక్కా తిరుపతయ్య, వై.వెంకట శివయ్య, నూర్జహాన్, మహిళలు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర- హనుమంతునిపాడు: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సు కార్యక్రమం మండల పరిధిలోని హాజీపురం గ్రామంలో శుక్రవారం తహసీల్దార్ బి.దిలీప్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని రెవెన్యూ సదస్సు నుండి అర్జీలను స్వీకరించారు. ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ శుక్రవారం 6వ తారీకు నుండి జనవరి 8వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులను గ్రామ పంచాయతీలలో నిర్వహించేలా షెడ్యూల్ రూపొందించారన్నారు. కనిగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కేశవ వర్ధన్ రెడ్డి, జనసేన నాయకులు వరి కూటి నాగరాజు, కనిగిరి ఎస్సై శ్రీరామ్, సానికొమ్ము తిరుపతిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి, మురహరి నరసయ్య, ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, గాయం రామిరెడ్డి, సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

బెయిల్‌పై వచ్చి ఆత్మహత్య

విశాలాంధ్ర-యర్రగొండ పాలెం : యర్రగొండపాలెం పట్టణంలోని చెంచు పాముల కాలనీలో ఓ హత్య కేసులో ఉన్న నిందితుడుగా ఉన్న రాజా బెయిల్‌పై వచ్చి ఉన్నాడు. అయితే శుక్రవారం ఉదయం ఇంట్లో ఎవరి లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. మృతుడు రాజాకు భార్య, పిల్లలు ఉన్నారు.

కరెంట్ షాక్‌తో గేదె మృతి

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని గోపాలుని పల్లి గ్రామంలో శుక్రవారం మేత కోసం వెళ్ళిన గేదె విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. గ్రామానికి చెందిన రైతు మాధవరావు గేదెను మేత కోసం సమీప పొలాలలోకి తీసుకువెళ్తున్నాడు. ఈ క్రమంలో ట్రాన్స్ ఫార్మర్ పక్కనే ఉన్న ఎర్త్ వైరును తాకి గేదె మృతి చెందింది. గేద విలువ రూ.90 వేలు ఉంటుందని ఇటీవలనే అప్పుచేసి గేదెను కొనుగోలు చేసినట్లు రైతు తెలిపాడు.

ప్రతి అర్జీ పరిష్కరిస్తాం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ప్రతి అర్జీని పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. యర్రగొండపాలెం మండలం మురారిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోని భూ సమస్యలు, రెవిన్యూ పరిధిలోని సమస్యలను తక్షణమే పరిష్కరించుకునే వేదికగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. గ్రామంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను తక్షణమే అధికారులు పరిష్కరించేందుకు కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ప్రజల నుండి సమస్యలను అర్జీల రూపంలో తీసుకొని తక్షణ పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మండల తహశీల్దార్, మండల స్థాయి అధికారులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

‘గౌతమి’లో సెమీ క్రిస్మస్

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక శ్రీగౌతమీ డిగ్రీ కళాశాలలో అడ్మిన్ నాని ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏబీయం చర్చ్ పాస్టర్ డి.ప్రభుదాసు ముఖ్య అతిథిగా పాల్గొని లోకమును రక్షించుటకు దేవుడే మానవుడిగా జన్మించిన విధానాన్ని, క్రీస్తు చూపిన సత్యమైన ప్రేమ మార్గాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం అధ్యాపకులతో కలిసి కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచి పెట్టి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు దేవదానం, వెంకటేశ్వర్‌రెడ్డి, విద్యార్థులున్నారు.

‘స్పందన’కు ప్రతిష్టాత్మక స్కూల్ ఎక్సలెన్స్ అవార్డు

విశాలాంధ్ర-రాచర్ల : బ్రెయిన్ ఫీడ్ అనే సంస్థ వారు దేశవ్యాప్తంగా ఉన్న స్కూల్స్‌లో అత్యుత్తమ విద్యనందిస్తూ విద్యార్థుల సమగ్ర ప్రగతికి కృషిచేస్తున్న అత్యుత్తమ స్కూల్స్‌కు అందించే ప్రతిష్టాత్మక స్కూల్ ఎక్సెలెన్స్ అవార్డుఈ సంవత్సరం కూడా స్పందన విద్యాసంస్థలను వరించింది. ఈ అవార్డును హైదరాబాద్ హైటెక్ సిటీ నందు జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో స్పందన విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల సుధీర్ కుమార్ రెడ్డి మరియు ప్రిన్సిపల్ పేర్ల.సుస్మితా రెడ్డి అందుకున్నారు. అవార్డు తీసుకున్న అనంతరం పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల సుధీర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్పందన విద్యాసంస్థలకు బెస్ట్ స్కూల్ అవార్డ్ రావడం గర్వకారణం అని, అలాగే ఈ అవార్డ్ సాధించుటకు నిరంతరం కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కొనియాడారు. స్పందన విద్యాసంస్థలలో విద్యార్థులకు చదువుతో పాటు వివిధ రంగాలలో నైపుణ్యం సాధించేందుకు ఐ.ఐ.టి., అబాకస్, వేదిక్ మ్యాథ్స్, హ్యాండ్ రైటింగ్, అటల్ టింకరింగ్ ల్యాబ్, స్పోర్ట్స్, స్పోకెన్ ఇంగ్లీష్ వంటి ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ, విద్యార్థులను అన్నీ రంగాలలో ముందుంచుతున్నందుకే రెండవ సారి కూడా ఇలాంటి ప్రతిష్టాత్మక అవార్డు మన స్పందన విద్యాసంస్థలకు వచ్చిందని తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డును విద్యార్థినీ విద్యార్థులకు మరియు వారి తల్లితండ్రులకు కృతజ్ఞతాపూర్వకంగా అంకితం చేస్తున్నానని తెలియజేశారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పలకలు పంపిణీ

విశాలాంధ్ర-పామూరు : రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకొని సీఎస్ పురం రోడ్డులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు బాల బాలికలకు నోటు పుస్తకాలును టిడిపి నేతలు యారవ్ శ్రీనివాసులు, మెంట నరసింహారావు చేతల మీదుగా పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో అన్ని వర్గాలు సమన్యాయం కలిగించే విధముగా రూపొందించడం జరిగిందన్నారు. రాజ్యాంగ ఫలాలను అన్ని వర్గాల ప్రజలు అనుభవిస్తున్నారని, దేశానికి చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. విద్యార్థిని విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, పత్తు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com శనివారం 07 । డిసెంబర్ । 2024

ప్రపంచం గర్వించదగ్గ మేధావి అంబేద్కర్

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పెద్ద దోర్నాలలోని నటరాజ్ సెంటర్లో శుక్రవారం అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఎర్రగొండపాలెం వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు, మండల కన్వీన ర్ గంటా రమణారెడ్డి ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించరు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల కన్వీనర్ ఘంటా వెంకటరమణ రెడ్డి, ఒంటెరు నాగేశ్వరావు మరియు చిన్న గుడిపాడు సర్పంచ్ వల్లభనేని పవన్ కుమార్, కటకానిపల్లె సర్పంచ్ పిక్కిలి కాశిరావు, సచివాలయం కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి, దొండేటి కృష్ణారెడ్డి, అమ్మిరెడ్డి లక్ష్మిరెడ్డి, పల్లా మల్లికార్జున్, లాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కంభం : పట్టణంలోని కందులాపురం సెంటర్ కూడలి నందు గల అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సొసైటీ రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షుడు కాటమాల చెన్నకేశవరావు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కందులాపురం సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర అలాగే ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం చెన్నకేశవరావు మాట్లాడుతూ మన భారతదేశానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు మరపురానివని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల తహసీల్దార్ కిరణ్ కుమార్, ఎంపీడీవో వీరభద్రాచారి, ఎంఈఓ మాలాద్రి, ఎంపీపీ తులసమ్మ, కందులాపురం సర్పంచి రజనీ, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సెక్రెటరీ పగడాల పాండు, కలాం కమిటీ సభ్యులు సుభాష్ సుమన్, డేవిడ్, అబ్రహం, సిఐటియు కంభం మండలం ప్రధాన కార్యదర్శి అన్వర్ భాష పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండల కేంద్రమైన పెద్దారవీడులో ఎర్రగొండపాలెం నియోజకవర్గ శాసన సభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా పెద్దారవీడు సర్పంచి దుగ్గెం చెన్నమ్మ ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో వేశపోగు కరుణాకర్ దుగ్గెంభాస్కర్ వేశపోగు సాల్మన్ రాజు వేశపోగు నాగయ్య దుగ్గెం అచ్చయ్య. వేశపోగు బెన్ని. వైసీపీ మండల యూత్ అధ్యక్షులు దుగ్గెం దినేష్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలోని గుజ్జుల ఎలమందరెడ్డి స్మారక భవనంలో శుక్రవారం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు శుక్రవారం అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జోహార్ బిఆర్ అంబేద్కర్ జోహార్ అంటూ నినాదాలు చేశారు. మాజీ ఎంపీటీసీ సభ్యుడు మంచికల చిన్న కోటేశ్వరరావు, డిబిఎస్‌యు నాయకులు చింతకుంట్ల జాబ్, అంబేద్కర్ అసోసియేషన్ నాయకులు పిల్లి బాల నరసయ్య, పీవీ కొండయ్య, పత్రా పిచ్చయ్య మాజీ సర్పంచ్ పొనుగోటి అంజిరెడ్డి రంగయ్య పాల్గొన్నారు.

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక ఓబ్బాపురంలో దర్శి నియోజకవర్గ తెదేపా యువత కార్యదర్శి కుందుర్తి లక్ష్మణ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడియాల రమేష్ పాల్గొని నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ అన్న దానాన్ని ప్రారంభించారు. మండల సీపీయం కార్యదర్శి చిరుపల్లి అంజయ్య ఆధ్వర్యంలో స్థానిక అడ్డరోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు ఎన్.శివ కోటేశ్వరరావు, మోడి వెంకటేశ్వర్లు, కె.సుబ్బారావు, పి.చెన్నయ్య, షేక్.తోహిద్, బూరగ బాబు, సీపీయం కార్యకర్తలు కుందుర్తి అనిల్, తిరుపతయ్య, కిరణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ముండ్లమూరు : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహోన్నత వ్యక్తి అని నేటి యువతకు ఆదర్శప్రాయం అని ఎంపీడీవో ఆర్ జనార్ధన్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతి అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో కల్పన, వెలుగు ఏపీఎం ఎం హనుమంతరావు, జూనియర్ అసిస్టెంట్ రోజా మేరీ, టైపిస్ట్ గుంటి ఆంద్రియ, ఎంసిఓపి మనోహర్, డీఈవో అరుణ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-వెలిగండ్ల :

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి పురస్కరించు కొని మండలంలో వేలిగండ్ల లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి దళిత ప్రజా సంఘులు ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగినది. వారు మాట్లాడుతూ సమాజంలో ఎందరో జన్మిస్తున్నారు మరియు గతిస్తూనే ఉన్నారు కానీ కొందరు మాత్రమే లక్ష్యం కోసం కృషి చేస్తారని అన్నారు. నవభారత నిర్మాత భారత రత్న అవార్డు గ్రహీత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వారు కొనియాడారు. ఈ కార్యక్రమాని విజయవంతం చేయటానికి మేడబోయిన గురవయ్య బాలయ్య జుటికే ఏసేపు చెన్నకేశవులు పల్లె పోగు పెద్దయ్య తగరం గుండయ్య గోన జీవయ్య భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతతం చేయడం జరిగినది. కార్యక్రమానికి కనిగిరి నియోజకవర్గం ఎంఆర్పిఎస్ కో ఇంచార్జ్ జేపీ రాజు మాదిగ వెలిగండ్ల మండల అధ్యక్షులు కుమ్మరి కుంట రాజు మాదిగ మండల ఎంఆర్పిఎస్ ఉపాధ్యక్షులు పల్లె పోగు యోహాన్ మాదిగ పల్లె పోగు యోహాన్ మాదిగ టిడిపి ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి యద్దనపూడి సాల్మన్, టిడిపి నాయకులు బండి శ్రీను రాజు కుమ్మరి కుంట డేవిడ్, తాతపూడి నాని, జుటికే సుధా మాదిగ స్టూడియో మనోహర్ పాల్గొన్నారు.

కలుపు నివారణపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-ముండ్లమూరు : రైతులకు కలుపు నివారణ చర్యల పట్ల బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు అవగాహన కల్పించారు. మండల కేంద్రమైన ముండ్లమూరులో శుక్రవారం పంట పొలాలను వారు పరిశీలించారు. జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) కార్యక్రమంలో భాగంగా పలు రకాల పంటలను పరిశీలించి కలుపు నివారణ చర్యల పట్ల అవగాహన కల్పించారు. వయ్యారి భామ కలుపు నివారణకు సస్యరక్షణ చర్యల పట్ల అవగాహన కల్పించడం జరిగింది. కలుపు వలన జరిగే నష్టాలను రైతులకు వివరించి తీసుకోవాల్సిన చర్యల పట్ల వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కే.విజయ ప్రకాష్, రావేప్ ఇంచార్జ్ పి.భరత్ చంద్ర విద్యార్థులు గోపికృష్ణ, భాను, లాహిత్, అనంత్, లక్ష్మణ్, జస్వంత్, కౌశిక్, జానీ, నిఖిల్, ఆదిత్య, జగదీష్, అజయ్, అభిషేక్, హర్షవర్ధన్, మణికంఠ, శివ కళ్యాణ్, కేశవ, కార్తీక్, సంతోష్, బాలకృష్ణ, అజిత్, ఆకాష్, సీతం, పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర-పామూరు : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు ను మండల టీడీపీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక కనిగిరి రోడ్డు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో ఎన్డీఏ కూటమి నేతలు ఘన నివాళులర్పించారు. కార్య క్రమములో టిడిపి నేతలు యారవ శ్రీనివాసులు, ఎంపీటీసీలు బొల్లా నరసింహారావు చౌదరి, ఆకుపాటి వెంకటేష్, మాజీ సర్పంచ్ డివి మనోహర్, మెంట నరసింహారావు, ఇరి కోటిరెడ్డి, ఉప్పలపాటి హరిబాబు, పిడుగు శ్రీనివాసులు, నొసం నాగేంద్ర చారి, మోబినా మౌలాలి, దేవరపు మాల్యాద్రి, టి.వి.కే. సుబ్బారావు, నరసింగు సాంబయ్య, జనసేన నాయకులు వై.రహీముల్లా, దర్శి ఏడుకొండలు, బిజెపి నాయకులు కొండిశెట్టి వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర పునర్‌నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే కందుల

విశాలాంధ్ర-తర్లుపాడు :

రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలలో పేద బలహీన వర్గాల ప్రజలందరూ దౌర్జన్యాలకు, కక్ష, కార్పన్యాలకు, భూ కబ్జాలకు గురైఆర్థికంగారాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకు పోయిందని, అలాంటి రాష్ట్రాన్ని పునర్నిర్మించ డానికి సుదీర్ఘ అనుభవం కలిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులుకందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. తర్లుపాడు మండలంలోని బుడ్డ పల్లి గ్రామంలో నంద్యాల కాశయ్య అధ్యక్షతన గ్రామ రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందులు నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో దగా పడ్డ పేద బలహీన వర్గాల వారి భూ సమస్యలను పరిష్కరించడానికి శ్రీకారం చుట్టిం దన్నారు. గామాల్లో జీవిస్తున్న పేద బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే బుడ్డపల్లి గ్రామాన్ని అన్ని రకాల మౌలిక సదుపాయాలతో మోడల్ గ్రామంగా తీర్చి దిద్దేం దుకు రెండు కోట్ల 6,00,000 రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ గ్రామంతో సుమారు 50సంవత్సరాల నుండి విడదీయ రాని అనుబంధం ఉందన్నారు. అనంతరం గ్రామ ప్రజలువారి వారి సమస్యలతో కూడిన అర్జీలను రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే కందుల సమక్షంలో ఆయనకు తెలుపుతూ సంబంధిత అధికారులకు అందజేసి రసీదులు పొందడం జరిగింది. తహసీల్దార్ విజయ భాస్కరరావు, ఎంపీడీవో చక్రపాణి ప్రసాద్, ఈ ఓ ఆర్డిసుకుమార్, పంచాయతి రాజ్ జె ఈ, అంకమ్మరావు, వీఆర్వో వై.కాశీ విశ్వేశ్వర రెడ్డి, సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు మోర వెంకటరెడ్డి, క్లస్టర్ ఇంచార్జి కుందురు కాశిరెడ్డి, కోలగట్ల కాశీశ్వర రెడ్డి, రోశప్ప నాయుడు, నరసింహ, గురవయ్య, నంద్యాల కాశయ్య, శ్రీను, మాలకొండయ్య, కొండలు పాల్గొన్నారు.

బీఆర్ అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

కలెక్టర్ వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా జమ్ముల పాలెం రోడ్డులోని ఆయన విగ్రహం వద్ద చిత్రపటానికి పూల దండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో ఇబ్బందులు, సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ ఆగిపోకుండా ధైర్య సాహసాలతో జీవితాన్ని కొనసాగించారన్నారు. కులవివక్షతపై ఆ రోజులు అనేక పోరాటాలు సాగించారన్నారు. ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లి బారిష్టర్ స్థాయికి ఎదిగారన్నారు. భారతదేశంలో జరిగిన స్వాతంత్ర ఉద్యమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రముఖ పాత్ర పోషించి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. భారతదేశంలో జరుగుతున్న సామాజిక రుగ్మతలపై పోరాటం చేసి వెనుకబడిన వర్గాల ప్రజలకు దారి చూపిన దార్శినికుడన్నారు. భారతదేశంలో అన్ని మత గ్రంథాల కంటే భారత రాజ్యాంగం ఎంతో గొప్పదన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ భారతదేశంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి కోసం అనేక సంస్కరణలు చేపట్టారన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశంలో జన్మించడం చాలా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. భారత రాజ్యాంగం తయారు చేయడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు పాటు కష్టపడి రాజ్యాంగాన్ని రచించారన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేపట్టిన సంస్కరణలను రాబోయే తరాలు కూడా స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ బాపట్ల ప్రఖర్ జైన్, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, షెడ్యూల్ కుల సంఘాల నాయకులు కులాల షెడ్యూల్ కులాల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారమే ధ్యేయంగా సదస్సులు

విశాలాంధ్ర-పర్చూరు: భూసమస్యల పరిష్కారమే ధ్యేయంగా రెవెన్యూ సదస్సులు దోహదపడతాయని తహసీల్దార్ పి.బ్రహ్మయ్య తెలిపారు. మండలంలోని ఉప్పుటూరు గ్రామంలో శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సులో భూసమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ స్థలాలు, పొలాల సమస్యలపై అర్జీలను వచ్చాయని తెలిపారు. అర్జీల వివరాలు తెలుపుతూ..సర్వే సమస్యలు రెండు, ఎండో మెంట్ అర్జీలు రెండు, భూముల ఆక్రమణపై నాలుగు, పాసుపుస్తకాల సవరణకు రెండు మొత్తం 12 అర్జీలు అందాయని తెలిపారు. సబ్‌రిజిస్ట్రార్ సర్రా హరికృష్ణ, ఆర్ఎస్ డీటీ అరుణ, ఎంఆర్ఐ బి.ప్రేమ్ కుమార్, సర్వేయర్ బాలాంజనేయులు, రైతులు ఉన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - యద్దనపూడి : యద్దనపూడి ప్రాథమిక ఆరోగ్య శాఖ వైద్యాధికారి డాక్టర్ శ్రీహర్ష స్థానిక పాదమిక పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులను పరీక్షించి వివరాలు నమోదు చేశారు. ఆరోగ్య విషయాలపై విద్యార్థులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి పోషకాహారం తీసుకుని బలంగా ఉండాలన్నారు. జంక్ ఫుడ్, శీతల పానీయాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రావి శ్రీనివాసరావు, సునంద, ఏఎన్ఎం షకీలా భాను, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలు :అజిత్‌కుమార్

విశాలాంధ్ర - బల్లికురవ : విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలు అవరోధించాలంటే విద్యతోనే సాధ్యమని ప్రతి ఒక్కరు కష్టపడి చదువుకోవాలని తద్వారా విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సులభంగా చేరుకోవచ్చని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ అజిత్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొప్పెరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బ్యాంకింగ్ పై అవగాహన కార్యక్రమంలో భాగంగా పెద్ద అంబడిపూడి గ్రామంలోని యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ మోహన్ బాబు, స్కూల్ బ్యాంకింగ్ మైక్రో ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్, ఉపాధ్యాయులు కుంచాల పార్వతీ విద్యార్థులు పాల్గొన్నారు.

కోటయ్య వృద్ధాశ్రమానికి శంభుప్రియా సేవాసమితి చేయూత

విశాలాంధ్ర - చీరాల : చీరాల కోటయ్య అనాధ వృద్ధ శరణాలయానికి గుంటూరుకు చెందిన శంభ ప్రియా సేవా సమితి చేయూత అందించింది. శుక్రవారం భారీగా నిత్యావసరాలు, కూరగాయలు, దుస్తులు, దుప్పట్లు వృద్ధాశ్రమానికి అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ గుంటూరులో పలు ఆశ్రమాల్లో వృద్ధులకు అందజేస్తున్న నిస్వార్థ సేవను గుర్తించి 15 ఏళ్లగా చీరాల కోటయ్య ఆశ్రమానికి సంస్థ తరుపున సాయం అందిస్తున్నా మన్నారు. కన్నయ్య, సుగుణ, శ్రీవైష్ణవి, మౌనిషాసీతా, గాయత్రి, సరస్వతీదేవి, సీతారత్నం, వేదవతి, మార్కండేయులు, రేణుకాదేవి, రాజేశ్వరి పాల్గొన్నారు.

రెండు కార్లు ఢీ ఇరువురికి గాయాలు

విశాలాంధ్ర - వేమూరు : మండలంలోని జంపని గ్రామంలో శుక్రవారం ఉదయం రావులమ్మ చెరువు మలుపులో రెండు కార్లు ఢీకొన్న ప్రమాదంలో ఒక వ్యక్తి గాయ పడ్డాడు. వివరాల ప్రకారం ఉదయం 9.30 గంటల సమయంలో తెనాలి నుండి వస్తున్న కారును జువ్వలపాలెం నుంచి వేగంగా వస్తున్న కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తెనాలి వైపు నుంచి వైద్యుడు తన కారులో వస్తున్నాడు, ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టడంతో కారులో ఉన్న ఎయిర్ బెలూన్ ఓపెన్ కావడంతో పెను ప్రమాదం తప్పింది. అయితే మరో కారులో ఉన్న వ్యక్తికి గాయాలు కాగా వైద్యశాలకు తరలించారు. దీనిపై వేమూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలపారు.

ఘనంగా సావిత్రి జయంతి

విశాలాంధ్ర - రేపల్లె : మహనటి సావిత్రి 88వ జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వడ్డివారిపాలెంలో సావిత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోట సుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా పాల్గొని సావిత్రి చేసిన సేవలను కొనియాడారు. పాఠశాల బస్సు రవాణా నిమిత్తం నెలకు రూ.70 వేలు చొప్పున రెండు సంవత్సరాలు రవాణా ఖర్చులు చెల్లించుటకు అంగీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్డి లక్ష్మీ లక్ష్మోజి కోట సుబ్రమణ్యం చేసిన ఆర్థిక సహాయానికి ధన్యవాదాలు తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.మాధవి కోట సుబ్రహ్మణ్యంను ఘనంగా సన్మానించి సత్కరించారు. పిఎంసి చైర్మన్ గాడికోయి రామకృష్ణ, గ్రామ పెద్దలు వడ్డి. హనుమంతరావు, బస్ మేనేజమెంట్ కమిటీ చైర్మన్ తులం రమణ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

విశాలాంధ్ర - నిజాంపట్నం : క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి దోహదం చేస్తాయని టీడీపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ అన్నారు. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల విభాగంలో ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి పాల్గొనే 11 మంది క్రీడా కారిణుల శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా బొమ్మిడి రామకృష్ణ తన సొంత ఆర్థిక ఖర్చులతో రూ.15 వేలు విలువైన స్పోర్ట్స్ కిట్ డ్రస్లను శుక్రవారం నిజాంపట్నం జడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడాకారిణులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. ప్రతి ఒక్కరిలో పట్టుదల, కృషి ఉంటే దేనినైనా సాధించవచ్చన్నారు. క్రీడల్లో కూడా రాణించి దేశానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. హైస్కూల్ పాఠశాల ప్రహరీ గోడ, వాకింగ్ ట్రాక్ డెవలప్, విద్యార్థులకు ప్లే గ్రౌండ్‌లకు సదుపాయాలు ఏర్పాట్ల గురించి మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లి గ్రాంట్లు మంజూరు చేయించి పాఠశాల అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమన్నారాయణ, టీడీపీ సీనియర్ మైనార్టీ నాయకులు ఖాదర్ బాబు, నరసింహ మూర్తి, ఇమ్రాన్ ఖాన్, జిలాని, షేక్ మీరా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర - యద్దనపూడి : రైతులు భూసమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ కే.రవి కుమార్ తెలిపారు. మండలంలోని అనంతవరం గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. సదస్సులో 25 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని, ప్రతి గ్రామంలో రైతులు తమ భూములకు సంబంధించి ఏ సమస్యలు ఉన్న అర్జీలు రూపంలో వివరాలు తెలిపి, వెంటనే పరిష్కరించుకోవచ్చని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుదే తారక రామారావు, కొరటాల వంశీకృష్ణ, నిమ్మల సాంబశివరావు, పోపూరి సాంబశివరావు, పోపూరి హనుమంత రావు, డిప్యూటీ తహసీల్దార్ మస్తాన్‌రావు, ఎండోమెంట్ ఈఈ నాగేశ్వరరావు, ఆర్ఐ సత్యనారాయణ, సర్వేరు సాంబశివరావు, వీఆర్వో శేషు, పంచాయతీ కార్యదర్శులు మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

తహసీల్దార్ సిహెచ్ పద్మావతి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఈ సదస్సులు ఎంతగానో దోహదపడతాయని తహసీల్దార్ సిహెచ్ పద్మావతి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఆరేపల్లి తూర్పుపాలెం గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించి ఈ సదస్సుల ద్వారా ప్రజలకు లభించే సేవలను గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల సత్వర పరిష్కారానికి ఈ సదస్సులు ఉపకరిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆర్ఐ మౌనిక, ఆయా గ్రామ వీఆర్వోలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

విశాలాంధ్ర epaper.visalaandhra.com శనివారం 07 । డిసెంబరు । 2024

వాడవాడలా బీఆర్ అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర-పర్చూరు: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వేడుకలు స్థానిక బొమ్మల సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. అంబేద్కర్‌కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయాలను కొన సాగించాలని నినాదాలు చేశారు. వడ్డిము క్కల అబ్రహం, నలిగల కిషోర్, షేక్ కాలేషావలి, కె.భూ షణం, రాజాలు, బత్తుల లింకన్, కె.న్యూటన్, చంద్ర, బుజ్జి ఉన్నారు.

వైసీపీ ఆధ్వర్యంలో....

విశాలాంధ్ర-పర్చూరు: వైసీపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు స్థానిక బొమ్మల సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం ఘనంగా జరిగాయి. అంబేద్కర్‌కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కటారి అప్పారావు, గాజుల రమేష్, కోటా శ్రీనివాసరావు, మల్లా శ్రీనివాసరావు, కంచనపల్లి రమేష్, యద్దనపూడి హరిప్రసాద్, లంకా శివ, షేక్ కాలేషావలి, కె.భూషణం, రాజాలు, లింకన్, న్యూటన్; చంద్ర, బుజ్జి ఉన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో....

విశాలాంధ్ర - అద్దంకి : భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని బంగ్లా రోడ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశానికి అత్యున్నతమైన రాజ్యాంగ రచన చేసి అందరికీ సమాన హక్కులు కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి చుండూరి మురళి సుధాకర్ రావు,మల్లాది శ్రీనివాసరావు,సంధి రెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో....

విశాలాంధ్ర - యద్దనపూడి : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఎంపీడీవో షేక్ మహమ్మద్ అఖిబ్ జావేద్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ గొప్పతనాన్ని గురించి,అంబేద్కర్ ఆశయ సాధన గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో ఏవో లక్ష్మి నారాయణ,ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

చీరాలలో....

విశాలాంధ్ర - చీరాల రూరల్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతో భారతదేశంలో నివసించే ప్రజలందరికీ రక్షణ లభించిందని భారతీయ జనతా పార్టీ నాయకులు బండారుపల్లి హేమంత్ కుమార్ అన్నారు.అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని చీరాలలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అరవపల్లి కుమార్,మేడికొండ భరణీ రావు,తడవర్తి చంద్ర శేఖర్, నాసిన మణికుమార్, కెవిస్ వెంకటేశ్వ రరావు, భాజపా నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

చీరాలలో...

విశాలాంధ్ర - చీరాల : రాజ్యాంగం ద్వారా ప్రజలందరికీ సమాన హక్కులు అంబేద్కర్ కల్పించారని చీరాల మునిసిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు అన్నారు.చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కరణం వెంకటేష్ ఆదేశాల మేరకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ పట్టణ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రేపల్లెలో....

విశాలాంధ్ర - రేపల్లె : ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ స్ సమైక్య ప్రతినిధులు ఆధ్వర్యంలో పట్టణంలోని తాలూకా ఆఫీసు ఎదురుగా గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించా రు.తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సమైక్య ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసరావు,ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్ నాగమల్లేశ్వరరావు,గౌరవ అధ్యక్షులు దాసరి అమర్నాథ్ సిహెచ్ లక్ష్మణరావు,కార్యదర్శి వాగోలు బాబు రావు,నగరం మండల కన్వీనర్ కంచర్ల వెంకటరావు, వాగోలు రమేష్,పోలిమెట్ల నాగేశ్వరరావు, బిజెపి నాయకులు అన్నం సాయి వరప్రసాద్,ఏ.రామరాజు, చైతన్య వేదిక కన్వీనర్ రిటైర్డ్ టీచర్ కొండపల్లి వెంకటే శ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో...

విశాలాంధ్ర - రేపల్లె : ఆర్థికవేత్త,న్యాయ కోవిదుడు,రాజ నీతిజ్ఞుడు, భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్రధారి, అంటరానితనంపై అలుపెరుగని పోరు చేసిన భారతరత్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పట్టణ ఎస్సై రాజశేఖర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.నివాళు లు అర్పించిన వారిలో స్టేషన్ సిబ్బంది,మహిళా పోలీసులు ఉన్నారు.

చెరుపుపల్లిలో....

విశాలాంధ్ర - చెరుకుపల్లి : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అమరజీవి అని తహసీల్దార్ సిహెచ్ పద్మావతి అన్నారు.అంబేద్కర్ 68వ వర్ధంతిని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అలాగే మండల కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ సుభాని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై టి.అనిల్ కుమార్ అంబేద్కర్‌కు నివాళులర్పించి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు.టిడిపి నాయకులు స్థానిక కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అలాగే స్థానిక అంబేద్కర్ సెంటర్లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.వైసీపీ ఆధ్వర్యంలో రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జ్ ఈఊరు గణేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.జనసేన పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్చార్జ్ మత్తి భాస్కరరావు,మండల పార్టీ అధ్యక్షుడు దూళ్ల సురేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మండలంలోని అన్ని పంచాయతీ కార్యాలయాల్లోనూ ప్రభుత్వ కార్యాలయాల్లోని అంబేద్కర్ చిత్రపటాలకు ప్రజలు నీరాజనాలు పలికారు.

పామూరులో....

విశాలాంధ్ర-పామూరు : స్థానిక వైసిపి కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ను శు క్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు తో ఘన నివాళులు అర్పించారు.ఈకార్యక్రమంలో మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ షేక్ చాంద్ బాషా (బుజ్జి), సీనియర్ నాయకులు అంబటి కొండారెడ్డి,మండల బూతుకమిటీ అధ్యక్షులు గట్లా విజయభాస్కర్ రెడ్డి,కో-ఆప్షన్ సభ్యులు నాయబ్ రసూల్,షేక్ గయాజ్,ఇర్రి కృష్ణారెడ్డి,ఎస్టీ నాయకులు శ్రీరామ్ శ్రీనివాసులు,దండు నారాయణ రెడ్డి,పోలేపల్లి బాల సిద్దయ్య, షేక్ రసూల్ ఖాన్,సిద్దవటం వెంకటేశ్వర రెడ్డి,షేక్ కాలేషా తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద....

విశాలాంధ్ర-పామూరు : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో సీపీఐ నాయకులు ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్ర మంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, మండల సీపీఐ కార్యదర్శి పోతల ప్రభాకర్, రైతు సంఘం నాయకులు పేరం రఘునాథరెడ్డి, ఏఐటీయూసీ నాయకు లు ఇరివెంకట్ రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవటమే అంబేద్కర్‌కు నివాళి

విశాలాంధ్ర-ఒంగోలు: రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవటమే అంబేద్కర్ కు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బా రావు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఒంగోలులోని కలెక్టరేట్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్డీవో పేరయ్య, ఇన్సాఫ్ నాయకులు సలార్, దాసరి సుందరం, పిన్నిక శ్రీనివాస్, జగన్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా కార్యాలయంలో..

వైసీపీ జిల్లా కార్యాలయంలో అంబేద్కర్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైసీపీ

ఒంగోలు నియోజక వర్గం ఇన్‌ఛార్జ్ చుండూరి రవిబాబు, నగర అధ్యక్షులు కటారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కరవది గ్రామంలో....

ఒంగోలు మండలం కరవది గ్రామంలో సీపీఐ గ్రామ సమితి ఆధ్వర్యంలో బస్టాండు సెంటర్‌లో ఉన్న విగ్రహనికి పూల దండలతో నివాళు అర్పించటం జరిగినది. ఈకార్యక్రమంలో సీపీఐ సినియర్ నాయకులు శీతారామయ్య 'రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వి హనుమారెడ్డి, సీపీఐ ఒంగోలు మండలకార్యదర్శి 'గద్దల రవి కరవది గ్రామ శాఖ కార్యదర్శి 'కరవది హనుమంత రావు,వ్యవసాయ కార్మిక సంఘం ఒంగోలు మండల అద్యక్షులు గద్దె సుబ్బారావు, రమేష్ ,'పులి నరసింహరావు 'శ్రీను, మూర్తి తదితరులు డా: బి.ఆర్ అంబేద్కర్ విగ్రహనికి పూలమలతో నివాళులు అర్పించారు.

ఎస్పీ కార్యాలయంలో..

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ దామోదర్ మరియు పోలీస్ అధికారులు ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.

రెవెన్యూ సమస్యలు పరిష్కరించేందుకే గ్రామ సభ

విశాలాంధ్ర-దొనకొండ: రెవెన్యూ సమస్యలు పరిష్కరిచేందుకే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ బి. రమాదేవి తెలిపారు. సర్పంచ్ యామిని బాలిరెడ్డి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్, మండల నోడల్ అధికారి మదన్‌మోహన్, రీసర్వే డీటీ నాగార్జునరెడ్డి, ఆర్ఐ రామారావు, విఆర్ఓ తదితరులున్నారు.

CHANGE OF NAME

I, LAKSHMI UNNAVA (Old Name), W/o SRINIVASA RAO KOMMINENI, resident of H.No.4-07, Opp. Sivalayam, Komminenivari Palem, Ballikuruva Mandal, Bapatla District, 523 260, A.P. I have changed my name as LAKSHMI KOMMINENI (New Name), W/o. SRINIVASA RAO KOMMINENI. Hereafter my name is known as LAKSHMI KOMMINENI (New Name), W/o SRINIVASA RAO KOMMINENI.

జనసేనలోకి 'గోలి'

ప్రకాశంలో వైసీపీకి మరోషాక్

విశాలాంధ్ర-ఒంగోలు: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా బీసీ సెల్ అధ్యక్ష్య పదవికి గోలి తిరుపతి రావు రాజీనామా చేసి మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సమక్షయంలో జనసేన పార్టీలో చేరారు,ఈ సందర్భంగా ఒంగోలు లోని సుజాత నగర్ లో ఆయన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొంత కాలంగా తాను వైసిపి పార్టీ దూరంగా ఉంటున్నానని అన్నారు, వైసిపి పార్టీలో బీసీలకు అన్ని విధాలుగా అన్యాయం జరిగిందని, ఆ పార్టీలో సామాజిక న్యాయం ఎక్కడా లేదని ఆరోపించారు, కేవలం ఓటు బ్యాంకింగ్ కోసమే వైసిపి బీసీలను అడ్డుపెట్టుకుందని విమర్శించారు,కూటమి ప్రభుత్వంలో సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు, మొదటినుంచి తన ప్రయాణం బాలినేని తోనేనని ఆ ప్రయాణాన్ని చివరి వరకు ఆయన తోనే కొనసాగిస్తానని తెలియజేశారు,త్వరలోనే ప్రకాశం జిల్లా నుంచి జనసేన పార్టీలోకి భారీ వలసలు వుంటాయని అన్నారు,రానున్న రోజుల్లో జనసేన పార్టీ ఆశయ సాధనకు,పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు,ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు గొర్రెపాటి శ్రీనివాసరావు, కార్పొరేటర్,జనసేన పార్టీ ఒంగోలు నగర అధ్యక్షులు మలగా రమేష్,ఈశ్వర్ ,ప్రచార కమిటీ కోఆర్డినేటర్ జడ బాల నాగేంద్ర యాదవ్, దొంతుల కిషోర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

వలసల నివారణ చర్యలపై మాగుంట ప్రశ్న

విశాలాంధ్ర-ఒంగోలు: దేశంలో వాతావరణ సంబంధిత వలసల సమస్యపై పరిశోధన, సర్వే,అధ్యయనం, దాని ప్రభావం, ప్రభావిత ప్రదేశాలు, సమస్యను అడ్డుకొనే చర్యలు, ఖర్చు చేసిన నిధులు, పునరావాస చర్యలు, బాదిత కుటుంబాల పిల్లలకు రెసి రెసిడెన్సియల్ విద్య అవగాహన పెంపుదల గురించి ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ప్రశ్నించారు.దీనికి కేంద్ర పర్యా వరణ, అడవులు మరియు వాతావరణ మార్పుల శాఖ మంత్రి, కీర్తి వర్ధన్ సింగ్ సమాదానమిస్తూ వలసలనేవి ఆర్థిక, సాంఘిక, రాజకీయ, పర్యావరణ మరియు ఇతర కారకాల వలన సంభవించునని, ఇవి తాత్కాలికం లేక శాశ్వితం - స్వలపకాలికం లేక దీర్ఘకాలికం అనేది స్థానభ్రంశ కారణాలపై ఆధారపడి ఉండునని తెలిపారు.

దేశంలో వాతావరణ మార్పులు,వలసల ప్రేరేపణకు సంబంధించి స్థాపించబడిన అధ్యయనం దేశంలో ఏదీ లేదని, అయితే పర్యావరణంలో తీవ్రమైన మార్పులు మరియు సంఘటనలను పర్యవేక్షించిన అనేక అధ్యాయనాలను శాస్త్రం కూడా నిర్ధారించి, ఇది మరింత సంక్లిష్టమయిన అంశమని మరియు ప్రస్తుతం అభివృద్ధి చెందుచున్నదని తెలిపిందని తెలిపారు. ఉపశమనం, కోలుకోవడం, పునరావాసం తదితర చర్యలు "విపత్తు నిర్వహణ చట్టం 2005" నిబంధనలు, జాతీయ - రాష్ట్రాల విపత్తుల నిర్వహణ అధారిటీల మార్గదర్శకాలు, ఆదేశాల ప్రకారం నిర్వహించబడునని తెలిపారు.

మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

E.P.No. 36/2020 in O.S.No. 180/2015

బిట్వీన్ :
మట్టపల్లి సీతారామాంజనేయులు -D.H.R.
మరియు
రాయపాటి శకుంతల మరియు ఇతరులు - J.D.Rs

పై నంబరు అమలు పిటీషన్ నందు J.D.R.లైన రాయపాటి శకుంతల భర్త వెంకటేశ్వరరావు, ఏనుగుండ్లపాడు - గ్రామము, మద్దిపాడు మండలం, (J.d.r.1) కాట్రగడ్డ సుప్రియ, భర్త చిన్న, పమిడిపాడు గ్రామం, కొరిసెపాడు మండలం, (J.d.r.2) కొమ్ము శ్రావణి, భర్త సుధాకరరావు, తోవగుంట గ్రామం, ఒంగోలు మండలం, ప్రకాశం జిల్లా (Jdr.3) అనే మీకు ఆక్షేపణలు తెలుపుకొనుటకు శ్రీ కోర్టు వారు ది. 24-12-2024 తేదీకి వాయిదా వేసియున్నారు. కావున సదరు వాయిదా రోజు ఉదయం గం. 10.30 ని.లకు మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని, హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల సదరుపై నెంబరు కేసును మీ పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదా తేది : 24-12-2024

కొంగర హరి సత్యనారాయణ
D.H.R.తరపున న్యాయవాది, గురజాల

నోటీసు

మహారాజశ్రీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల సమస్యల పరిష్కార కమీషన్ గారి కోర్టు, కానూరు, విజయవాడలో

F.A. No. 65 / 2024

(గుంటూరు జిల్లా వినియోగదారుల ఫోరమ్ గుంటూరు వారి ఫైలు CC.No.72/2019)

బిట్వీన్:
డి.యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ మేనేజింగ్ డైరెక్టర్ వగైరాలు. ..అప్పిలెంట్స్
మరియు
మానం రంగారావు (డైడ్) వగైరాలు ...రెస్పాండెంట్స్ టు,

ఆర్-5:మానం సాయితేజ, తండ్రి. లేటు మానం రంగారావు, నివాస ఇంటి నెం.12-5-5, బాలకృష్ణాపురం, బాపట్ల, గుంటూరు జిల్లా, ప్రస్తుతం బాపట్ల జిల్లా.

పైనెంబరు అప్పీలు పిటీషన్‌లో 5వ రెస్పాండెంట్ అయిన మీకు పైస్టేట్ కమీషన్/శ్రీకోర్టువారి ద్వారా, నోటీసు పంపిననూ మీకు ముట్టనందున మీకు ఈపేపర్ ప్రకటన ద్వారా నోటీసు చేయవలసినదిగా పైకోర్టు/స్టేట్‌కమీషన్ వారు ఆర్డరువేస్తూ ది.26-12-2024కి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉ॥గం॥10-30ని॥లకు మీరు స్వయంగాగాని లేక మీ అడ్వకేటు ద్వారా గాని పై కమీషన్ వారి ఎదుట హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీపరోక్షమందు విచారించి తీర్మానించబడును.
(శ్రీయుత కమీషన్ వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది.26-12-2024.

చేబ్రోలు యజ్ఞ నారాయణ, అప్పిలెంట్స్ తరపు న్యాయవాది
కొత్తపేట, గుంటూరు.సెల్: 6304312232

College Code : BAKR Estd : 2007
BA & KR COLLEGE OF EDUCATION
(Approved by NCTE, Bengaluru, Affiliated to Andhra Kesari University, Ongole & Govt of A.P.)
MEDARAMETLA, Bapatla Dt, A.P.- 523212.
Ph: 92900 61586, 98491 15524, www.bakrcoe.co.in, mail : bakrcoe@gmail.com
Admission Notification for **B.Ed "A" & "B" Category** Seats Applications are invited from Eligible Candidates for Management Quota (Cat-B) and Cat- A / left over seats (Spot Admissions) for the Academic Year **2024-2025.**
Category A Seats: 74 & EWS - 10
Category B- Seats : 25
Total Vacancies : 109
Apply along with relevant certificates copies should submit in the college office on any working day by online in college Website / Post/ Mail on or before **13/12/2024** for selection of candidates. **Note:** Preference will be given to the A.P. State Candidates and left over Seats will be allotted to the other State Candidates.
PRINCIPAL Secretary & Correspondent

College Code : BVSR Estd : 2007
SRI BUCHEPALLI VENKAYAMMA SUBBAREDDY COLLEGE OF EDUCATION
(Approved by NCTE, Affiliated to Andhra Kesari University, Ongole & Govt of A.P.)
(Under the Management of **SRI SURYA SOCIAL SERVICE SOCIETY**)
CHIMAKURTHY, Prakasam Dt, A.P.- 523226.
Ph: 98495 12126, 98485 47462, www.sbvsrcoe.in, mail : sbvsrcoe@gmail.com
B.Ed. Admission Notification for Category 'A' & 'B' Seats
Applications are invited from eligible candidates for Management Quota **(Category-B)** & Spot Admissions **(Category-A)** Seats for the academic year **2024-2025**
Category - A: 74 Seats | Category- B:25 Seats | EWS: 10 Seats | TOTAL: 109 Seats
Application form can be downloaded from college website: **www.sbvsrcoe.in** or directly collect from college office. Filled in applications along with copies of relevant certificates should be submitted in college office in person / online between 10 am to 5 pm on any working day or by post on or before **13/12/2024.** Selection of candidates will be made as per Government / **APSCHE** guidelines, Andhra Pradesh.
PRINCIPAL Secretary & Correspondent

College Code : **SSCO**
SRI SAI COLLEGE OF EDUCATION
(Approved by NCTE, Bengaluru, Affiliated to Andhra Kesari University, Ongole & Govt of A.P.)
Plot No: 213/2, ONGOLE, Prakasam Dt, A.P.- 523002.
Ph: 99120 83832, www.sscoe.co.in, mail : srisaibedcollege154@gmail.com
Admission Notification for **B.Ed "A" & "B" Category** Seats Applications are invited from Eligible Candidates for Management Quota (Cat-B) and Cat- A / left over seats (Spot Admissions) for the Academic Year **2024-2025.**
Category A Seats: 75 & EWS - 10
Category B- Seats : 25
Total Vacancies : 110
Apply along with relevant certificates copies should submit in the college office on any working day by online in college Website / Post/ Mail on or before **13/12/2024** for selection of candidates. **Note :** Preference will be given to the A.P. State Candidates and left over Seats will be allotted to the other State Candidates.
PRINCIPAL Secretary & Correspondent

College Code : SVSC Estd : 2016
SRI VENKATA SAI COLLEGE OF EDUCATION
(Approved by NCTE, Bengaluru, Affiliated to Andhra Kesari University, Ongole & Govt of A.P.)
ADDANKI, Bapatla Dt, A.P.- 523201. **Cell: 9346347043, 9676167299**
www.srivenkatasai.com, Mail .srivenkatasaicollegeofeduadk@gmail.com
Admission Notification for **B.Ed "A" & "B" Category** Seats Applications are invited from Eligible Candidates for Management Quota (Cat-B) and Cat- A / left over seats (Spot Admissions) for the Academic Year **2024-2025.**
Category A Seats: 75 & EWS - 10
Category B- Seats : 25
Total Vacancies : 110
Apply along with relevant certificates copies should submit in the college office on any working day by online in college Website / Post/ Mail on or before **13/12/2024** for selection of candidates. **Note:** Preference will be given to the A.P. State Candidates and left over Seats will be allotted to the other State Candidates.
PRINCIPAL Secretary & Correspondent

SRI LAKSHMI SRAVANI COLLEGE OF EDUCATION (B.Ed)
(Approved by NCTE, Bengaluru, Affiliated to Andhra Kesari University, Ongole & Govt of A.P.)
Under the Management of **Little Flowers Educational Society**
Ravinuthala Road, **MEDARAMETLA - 523 212**, BAPATLA Dt, A.P.
Ph: 96322 44006, www.slseducation.in
B.Ed. Admission Notification for Category 'A' & 'B' Seats
Applications are invited from eligible candidates for Management Quota **(Category-B)** & Spot Admissions **(Category-A)** Seats for the academic year **2024-2025.**
Category - A: 38 Seats | Category- B:12 Seats | EWS: 05 Seats | TOTAL: 55 Seats
Application form can be downloaded from college website: **www.slseducation.in** or directly collect from college office. Filled in applications along with copies of relevant certificates should be submitted in college office in person / online between **10** am to **5** pm on any working day or by post on or before **13/12/2024.** Selection of candidates will be made as per **Government / APSCHE** guidelines, Andhra Pradesh.
PRINCIPAL Secretary & Correspondent

విశాలాంధ్ర epaper.visalaandhra.com శనివారం 07 | డిసెంబరు | 2024

కుచ్చెళ్ళపాడులో రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర - వేమూరు : రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని వీటి ద్వారా తమ రెవిన్యూ పరమైన సమస్యలు రైతులు పరిష్కరించుకోవాలని రెవెన్యూ సదస్సుల మండల ప్రత్యేక అధికారి డివి శివప్రసాద్ తెలియజేశారు.శుక్రవారం మండలంలోని కుచ్చుళ్ళపాడు,వెల్లబాడు గ్రామాల్లో రెవెన్యూ సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా రైతుల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామన్నారు.తహసీల్దార్ సుశీల మాట్లాడుతూ రైతులు తమ అపరిష్కరిత సమస్యలను పరిష్కరించే వేదికలే రెవిన్యూ సదస్సులు అన్నారు. సర్పంచ్ గాజుల వెంకటసుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి సాదిక్, రెవెన్యూ కార్యదర్శి శివకుమార్, రైతులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలు మెరుగైన సేవలందించాలి

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

విశాలాంధ్ర - మార్టూరు : అంగన్వాడీలు బాలింతలు,గర్భిణీలు చిన్నారులు ఆరోగ్యంగా ఉండేలా మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు.శుక్రవారం ఏలూరి క్యాంప్ కార్యాలయంలో 15 మంది వర్కర్లు,ఒక హెల్పర్‌కు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు మెరుగైన విద్య,ఆరోగ్యం అందించాలనే లక్ష్యంతో అంగన్వాడీల బలోపేతానికి కృషి చేస్తుందన్నారు. చిన్నారులకు,గర్భిణీలకు,బాలింతలకు విస్తృత సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలన్నారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి: తహసీల్దార్

విశాలాంధ్ర - అద్దంకి : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సంబంధించి భూ సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని మండల తహసీల్దార్ జి.శ్రీచరణ్ రైతులకు సూచించారు.శుక్రవారం మండలంలోని మణికేశ్వరం గ్రామంలో రెవెన్యూ అధికారులు రెవెన్యూ సదస్సు నిర్వహించారు.గ్రామంలో భూ యజమానుల దగ్గర నుండి వివిధ సమస్యలకు సంబంధించి అర్జీలను తాసిల్దార్ సేకరించారు.వాటిలో పరిష్కరించదగ్గ భూసమస్యలను అక్కడే పరిష్కరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి భీమయ్య,సర్వేయర్ శ్రీలక్ష్మి, ఎమ్మార్ఐ రామారావు,వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనలో అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - బాపట్ల : ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలకు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమానికి విచ్చేయనున్న నేపథ్యంలో గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, జిల్లా ఎస్పీ తుషార్‌లు శుక్రవారం భద్రత ఏర్పాట్లను పరిశీలించి పోలీస్ అధికారులకు బ్రీఫింగ్ నిర్వహించి బందోబస్తు విధుల గురించి దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, బందోబస్తు విధులకు హాజరైన డిఎస్పీలు,సిఐలు,ఎస్సైలు పాల్గొన్నారు.

భూహక్కులను రక్షించేందుకే రెవెన్యూ సదస్సులు

- ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పని లేదు
- సదస్సుల విజయవంతానికి రాత్రింబవళ్లు పర్యవేక్షిస్తా
- అధికారులు తప్పు చేస్తే కఠిన చర్యలు
- పేటేరు రెవెన్యూ సదస్సులో మంత్రి అనగాని

విశాలాంధ్ర - రేపల్లె : ప్రజలకున్న భూహక్కులను పరక్షించేందుకే రెవెన్యూ సదస్సులను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని రాష్ట్ర పొందడం జరిగింది రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు శుక్రవారం నుండి ప్రారంభంకాగా రేపల్లె మండలంలోని పేటేరు గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో మంత్రి అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు.కబ్జాల నుండి సామాన్యులకు రక్షణ కల్పించేలా భూ దురాక్రమణ నిరోధక చట్టాన్ని తీసుకువస్తున్నామని మంత్రి చెప్పారు. ప్రజల ఆస్తులకు కంటకంగా మారిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేశామన్నారు.ప్రజలు తమ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా చేయడమే రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. 33 రోజుల పాటు నిర్వహించే ఈ సదస్సులను విజయవంతం చేసేందుకు నేను రాత్రింబవళ్లు కష్టపడతానన్నారు. ఎల్లప్పుడూ పర్యవేక్షిస్తునే ఉంటానన్నారు. ఈ సదస్సుల నిర్వహణలో అధికారులు ఎవరైనా తప్పు చేసినట్లు తేలితే వారిని సస్పెండ్ చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. రెవెన్యూ అంశాలు మాత్రమే గాకుండా ఇతర అంశాలపైన కూడా ప్రజలు అర్జీలు పెట్టుకోవచ్చన్నారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రాజముద్రతో ఉన్న పాస్ పుస్తకాలను ఉచితంగా అందిస్తామని మంత్రి అనగాని తెలిపారు. భూముల రీ సర్వే తప్పుల తడకగానే సాగిందని, కనీసం సర్వే చేసేప్పుడు సంబంధిత భూ యజమానులకు నోటీసులు ఇవ్వలేదన్నారు. రీసర్వేపై తమ సమస్యలు చెప్పుకునేందుకు తగినంత సమయాన్ని ఇవ్వలేదని చెప్పారు. వీటన్నింటినీ సరి చేయడం కోసమే రీసర్వే నిర్వహించిన గ్రామాల్లోగ్రామ సభలు నిర్వహిస్తే దాదాపు 2 లక్షల 60 వేల వరకు ఫిర్యాదు వచ్చాయన్నారు. ప్రజలంతా వీటిని సద్వినియోగం చేసకోవాలని మంత్రి కోరారు. జిల్లా ప్రత్యేక అధికారి రెవెన్యూ శాఖ స్పెషల్ ఆఫీసర్ శేషగిరి బాబు, రేపల్లె ఆర్డీఓ రామలక్ష్మి, రేపల్లె తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో శోభారాణి, వ్యవసాయ శాఖ గ్రామ సర్పంచ్ వసుమతి కసుకుర్తి, బిజెపి రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంకొల్లు మాణిక్యరావు, జనసేన నాయకులు ప్రసాద్,గ్రామ టిడిపి అధ్యక్షులు గోలి శేషగిరిరావు,మాజీ ఉప సర్పంచ్ టిడిపి నాయకులు డివిఎస్ఆర్ శాస్త్రి, ఎస్సీ సెల్ మండల కార్యదర్శి పుసులూరి కోటేశ్వరరావు, వీరబాబు, గ్రామ కార్యదర్శి దాసరి శ్రీనివాసరావు రిజిస్ట్రేషన్ శాఖ జిల్లా అధికారి తేజస్విని, అధికారులు,అభ్యుదయ రైతులు గ్రామస్తులు నాయకులు ఏ. శివప్రసాద్,జి.శ్రీనివాసరావు,వై. ధర్మతేజ, టీ.మల్లికార్జునరావు,డి. అమర్నాథ్, సిహెచ్ నాగమల్లేశ్వరరావు, జి.మురహరరావు, ఎంపీటీసీలు తదితరులు సదస్సులో పాల్గొన్నారు.

అట్టడుగు వర్గాల అభివృద్ధే ధ్యేయం

ఎమ్మెల్యే మాలకొండయ్య

విశాలాంధ్ర - చీరాల : రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అట్టడుగు వర్గాల అభివృద్ధే ద్యేయంగా అంబేద్కర్ స్ఫూర్తితో పని చేస్తున్నామని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు.శుక్రవారం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా చీరాల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా సంచార జాతులకు టార్పాలిన్ పట్టాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అట్టడుగు వర్గాలలో జన్మించి విద్యను ఆయుధంగా చేసుకుని ప్రపంచ మేధావిగా ఎదిగి అణగారిన వర్గాల అభివృద్ధికి అంబేద్కర్ చేసిన సేవలు ఆదర్శ ప్రాయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి ఏసురత్నం,దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజినల్ కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు,ఏరియా కోఆర్డినేటర్ వి.భగ వాన్ దాస్ టీడీపీ,జనసేన,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

సీఎం పర్యటన నేపథ్యంలో

వాహనాలు దారి మళ్లింపు

విశాలాంధ్ర - బాపట్ల : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో స్వల్పంగా ట్రాఫిక్ దారి మళ్లింపు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ప్రజలు వాహనాదారులు గమనించి పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు.

వాహనాల దారి మళ్లింపు వివరాలు:

☞ చీరాల నుండి బాపట్ల మీదుగా పొన్నూరు, గుంటూరు వైపు వెళ్లే వాహనాలను, అంబేడ్కర్ సర్కిల్, జమ్ముల పాలెం ఫ్లైఓవర్, ఉప్పరపాలెం ఇందిరాగాంధీ సర్కిల్, దర్గా మీదుగా దారి మళ్లింపు

☞ బాపట్ల నుండి కర్లపాలెం, చెరుకుపల్లి, రేపల్లె వైపు వెళ్లు వాహనాలను గడియార స్తంభం సెంటర్, రాష్ట్రీయ రహదారి 216 మీదుగా దారి మళ్లింపు

☞ గుంటూరు, పొన్నూరు వైపు నుండి బాపట్ల పట్టణంలోకి వచ్చు వాహనాలను గుంటూరు ఫ్లైఓవర్ కుడి వైపు నుండి కలెక్టర్ బంగ్లా, దర్గా, ఉప్పరపాలెం రైల్వే గేట్, ఉప్పరపాలెం ఇందిరాగాంధీ సర్కిల్, జమ్ములపాలెం ఫ్లైఓవర్, అంబేడ్కర్ సర్కిల్ మీదుగా దారి మళ్లింపు

☞ రేపల్లె, చెరుకుపల్లి, కర్లపాలెం వైపు నుండి బాపట్ల పట్టణంలోకి వచ్చే వాహనాలు రాష్ట్రీయ రహదారి 216 మీదుగా సూర్యలంక రోడ్డులోకి వచ్చి గడియార స్తంభం సెంటర్ మీదుగా దారి మళ్లింపు

☞ ఉప్పరపాలెం రైల్వే గేట్, ఆర్ అండ్ బి బంగ్లా మీదుగా మున్సిపల్ ఉన్నత పాఠశాల వైపు వచ్చు వాహనాలు ఉప్పరపాలెం ఇందిరాగాంధీ సర్కిల్, జమ్ములపాలెం ఫ్లైఓవర్ మీదుగా

☞ ఆర్ అండ్ బి బంగ్లా మీదుగా ఉప్పరపాలెం వైపు వెళ్లే వాహనాలను పాత బస్టాండ్ సెంటర్, గడియార స్తంభం సెంటర్, జమ్ముల పాలెం ఫ్లైఓవర్, రైల్వే ట్రాక్ ప్రక్క నుండి ఉప్పరపాలెం ఇందిరాగాంధీ సర్కిల్ మీదుగా దారి మళ్లించడం జరిగిందని వివరించారు.

సీఎం కాన్వాయ్ ట్రయిల్ రన్

విశాలాంధ్ర - బాపట్ల : మున్సిపల్ ఉన్నత పాఠశాలకు రానున్న నేపథ్యంలో శుక్రవారం జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెలిప్యాడ్ నుండి మున్సిపల్ ఉన్నత పాఠశాల వరకు సీఎం కాన్వాయి ట్రయిల్ రన్‌ను నిర్వహించి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులలో ముఖ్యమంత్రి సమావేశమయ్యే తరగతి గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యమంత్రి పాల్గొనే వివిధ కార్యక్రమాల వద్ద భద్రతా ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేసారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ వచ్చేటప్పుడు బందోబస్తు విధులలో ఉన్న సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. కాన్వాయ్ ప్రారంభం నుంచి ముఖ్యమంత్రి కార్యక్రమం పూర్తయ్యేంత వరకూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా బాధ్యతాయుతంగా బందోబస్త్ విధులు నిర్వహిస్తూ సీఎం పర్యటనను విజయవంతంగా పూర్తి చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.

నూతన తహసీల్దారుగా రవినాయక్

విశాలాంధ్ర - బల్లికురవ : బల్లికురవ మండల నూతన తహసీ ల్దారుగా ఎం.రవి నాయక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. రవి నాయక్ అమరావతి సచి వాలయం నుండి బదిలీపై ఇక్కడికి రాగా ఇక్కడ పని చేస్తున్న తహసీల్దార్ కవిత అమరావతిలోని సిసిఎల్ఏకు బదిలీపై వెళ్లారు.ఈ సంద ర్భంగా తహసీల్దార్ రవి నాయక్ మాట్లాడుతూ నిత్య ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా అన్నారు.గ్రామాల్లో జరుగుతున్న రెవెన్యూ సదస్సులలో రైతుల భూ సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.